హద్దులు : ఉత్తరం : పాలపర్తి నాగేశ్వర రావు గారికి చెందిన లే అవుట్ రోడ్డు మరియు ఇతరులు, తూర్పు : అద్రి కుమార స్వామి గారి స్థలము, దక్షిణం : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము, పడమర : రామానుజుల వినోద శాస్త్రి మరియు ఇతరుల స్థలము.
రిజర్వు ధర : రూ.42,75,000/- **ధరావత్తు : రూ.4,27,500/-**

41 ఋణగ్రహీత : శ్రీ చిక్కాల శ్రీనివాస రావు, తండ్రి : కాశీ విశ్వేశ్వర రావు, 19-10-28/6, రెడ్డి కాలనీ, మాంటిస్సోరి స్కూల్ రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా
హామీదారు : శ్రీ చిన్నమిల్లి వెంకట సుబ్బయ్య, తండ్రి : కృష్ణమూర్తి, 7-40, బాలాజీ రావు పేట, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
బకాయి మొత్తం : రూ.66,33,772.90 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, గరగపర్రు రోడ్ నందలి ఆర్.ఎస్ నెం.227లో సమీప డోర్ నెం.4-12-3 వద్ద 338.65 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు శ్రీ చిక్కాల శ్రీనివాస రావు గారి పేరున కలదు.
హద్దులు : ఉత్తరం : జె. అరినారాయణ గారి ఆస్తి, తూర్పు : పుష్కాల రాఘవమ్మ గారి ఆస్తి , దక్షిణం : 15'-0" వెడల్పు గల ఉమ్మడి దారి, పడమర : జవ్వాది శ్రీనివాస రావు గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.41,15,000/- **ధరావత్తు : రూ.4,11,500/-**

42 ఋణగ్రహీత : శ్రీ వాళ్ల వెంకట రాజా, తండ్రి. రామచంద్రరాజా, డి ఎన్ ఆర్ కాలేజ్ రోడ్డు, బాలజ్యోతి స్కూల్ వెనుక వైపున, శ్రీరామపురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా
హామీదారు : శ్రీమతి వాళ్ల సువర్చల లక్ష్మి, భర్త. వాళ్ల వెంకట రాజా, డి ఎన్ ఆర్ కాలేజ్ రోడ్డు, బాలజ్యోతి స్కూల్ వెనుక వైపున, శ్రీరామపురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి సొమ్ము : రూ.63,00,208.22 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం, భీమవరం మున్సిపల్ ఏరియా వద్ద గల ఆర్.ఎస్.నెం.202/1 మరియు 201/3 నందు 1370.2 చ॥గ॥లు విస్తీర్ణంలోని 27.85 చ॥గ॥లు విస్తీర్ణంతో ఉన్న అంబికా కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులలో గల డోర్ నెం.3-9-45/21, అసెస్మెంట్ నెం.1074007797 లో శ్రీ వాళ్ల వెంకట రాజా, తండ్రి. రామచంద్రరాజా గారి పేరున ఉన్న ఆస్తి. హద్దులు : ఉత్తరం : 5 అం॥ల వెడల్పు గల ఉమ్మడి దారి 23-00", తూర్పు : ఈ ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ & సంబారి సత్యనారాయణ రాజా యొక్క షాపు 14-0" అం॥లు, దక్షిణం : ఈ ఆస్తి యొక్క ఉమ్మడి గోడ మరియు పెన్మెత్స వెంకట రామరాజు యొక్క షాపు, పడమర : 4-6" అం॥ల వెడల్పు గల ఉమ్మడి దారి 14-9" అం॥లు.
రిజర్వు ధర : రూ.35,00,000/- **ధరావత్తు : రూ.3,50,000/-**

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ నెం.08814-224482

43 ఋణగ్రహీత : శ్రీ అద్రి కుమారస్వామి, తండ్రి : అద్రి గంటయ్య, ఇ.నెం.6-194, పెద్ద రోడ్డు మోడి, కలవపూడి పోస్ట్, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
హామీదారు : శ్రీమతి అద్రి వెంకటరమణ, భర్త : జయరాజు, 6-194/1, మోడి గ్రామం, కలవపూడి పోస్ట్, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534236.
బకాయి మొత్తం : రూ.70,76,877/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా-534260, పాలకొల్లు మండలం, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, ఆర్.యస్.నెం.178, సమీప డోర్ నెం.47-2-129 వద్ద 504 చ.గ.లు విస్తీర్ణం గల నివాసిత స్థలము యావత్తు అద్రి కుమార్ స్వామి, తండ్రి : అద్రి గంటయ్య గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : పి. నాగేశ్వరరావు మరియు ఇతరుల భూమి & లే అవుట్ రోడ్డు, తూర్పు : పి.వీర్రాజు & ఇతరుల భూమి, దక్షిణం : ఆర్.వినోద శాస్త్రి మరియు ఇతరుల భూమి, పడమర : బి.జయరాజు గారి భూమి.
రిజర్వు ధర : రూ.42,75,000/- **ధరావత్తు : రూ.4,27,500/-**

44 ఋణగ్రహీత : శ్రీ మంగబొట్టి సురేంద్ర, తండ్రి : మాధవరావు, ప్రొప్రయిటర్ : శ్రీ సాయి సీ ఫుడ్స్, ప్లాటు నెం.60, ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్.టి.సి.డిపో బ్యాక్ సైడ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : మంగబొట్టి శేషవి దేవి, భర్త : మంగబొట్టి సురేంద్ర, ప్లాట్ నెం.60, ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్.టి.సి. డిపో బ్యాక్ సైడ్, భీమవరం, ప.గో॥జిల్లా
బకాయి మొత్తం : రూ.52,06,149.16 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందలి ఆర్.యస్.నెం.125, 123/3, 4ఏ, 4బి లో సమీప డి.నెం.1-125లో ఉన్న 348 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము యావత్తు మంగబొట్టి సురేంద్ర గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 20 అ॥ వెడల్పు గల ఉమ్మడి దారి అ॥ 65-00", తూర్పు : ప్లాట్ నెం.128 చెందిన స్థలం అ॥47-10", దక్షిణం : ప్లాట్ నెం.148 చెందిన స్థలం అ॥ 66-8", పడమర : 30 అ॥ వెడల్పుగల ఉమ్మడి దారి అ॥ 47-6".
రిజర్వు ధర : రూ.20,17,800/- **ధరావత్తు : రూ.2,01,780/-**
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందలి ఆర్.యస్.నెం. 125 ఆర్.యస్.123/3, 4ఏ, 4బి లో సమీప డి.నెం.1-125లో ఉన్న 293.82 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము యావత్తు మంగబొట్టి సురేంద్ర గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : 20 అ॥ వెడల్పు గల ఉమ్మడి దారి అ॥ 54-8", తూర్పు : ప్లాట్ నెం.39కి చెందిన స్థలం అ॥ 48-2", దక్షిణం : ప్లాట్ నెం.41కి చెందిన స్థలం అ॥ 55-2", పడమర : 30అ॥ వెడల్పుగల ఉమ్మడి దారి అ॥ 48-2".
రిజర్వు ధర : రూ.17,13,600/- **ధరావత్తు : రూ.1,71,360/-**

45 ఋణగ్రహీత : శ్రీ ఆర్తిగ శ్రీనివాస్, తండ్రి : సూర్యనారాయణ, ఇంటి నెం.ఎమ్‌ఐజి-1-128, హెచ్‌బి కాలనీ, సాయిబాబ గుడి రోడ్డు దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.
హామీదారు : శ్రీ శీలం సూర్యనారాయణ, తండ్రి : రామమూర్తి, డి.నెం.3-12-17, టీచర్స్ కాలనీ, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260
బకాయి సొమ్ము : రూ.74,49,353.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, గునుపూడి గ్రామం, చినరంగనిపాలెం, వార్డు నెం.23 (కొత్త), ఆర్.యస్.నెం.251/7 లోని సమీప డోర్ నెం.ఎమ్‌ఐజి-162 వద్ద 242.77 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ భూమి ఆర్తిగ శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి. హద్దులు : ఉత్తరం : పి.వెంకటేశ్వర రావు గారి కుటుంబం యొక్క స్థలము -104 లింకులు, తూర్పు : చినమిల్లి శ్రీనివాస రావు మరియు ఇతరుల స్థలము-48 లింకులు, దక్షిణం : ఆర్తిగ శ్రీనివాస్ గారి స్థలము-105 లింకులు, పడమర : కావిపల్లి సింహాచలం గారి స్థలము-48 లింకులు.
రిజర్వు ధర : రూ.1,09,25,000/- **ధరావత్తు : రూ.10,92,500/-**

46 ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ జలదుర్గ టింబర్ డిపో, ప్రొ. సింహాద్రి రామకిషోర్, డి.నెం.16-137/1, ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281, ప్రొప్రయిటర్ : శ్రీ సింహాద్రి రామకిషోర్, తండ్రి : శ్రీ యస్.వి. నరసింహారావు, డి.నెం.15-137/1, ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281. హామీదారులు : శ్రీమతి సింహాద్రి జలదుర్గ, భర్త : వెంకట నరసింహా రావు, డి.నెం.16-137/1, ఆర్.యస్.నెం.501/9, గొల్లగూడెం, మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534281.
బకాయి మొత్తం : రూ.28,48,041.05 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ఆర్.యస్.నెం.501/9, సమీప డోర్ నెం.16-137 వద్ద 242 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము శ్రీమతి సింహాద్రి జలదుర్గ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : కోట లింగేశ్వర రావు & కీసర నాగరాజు గార్ల ఆస్తి & 12"0" వెడల్పు ఉమ్మడి మార్గము, దక్షిణం : అమ్మకందారుని ఆస్తి, పడమర : అనంతపల్లి ఫణీంద్ర రామ వెంకట సుబ్బారావు & ఇతరుల ఆస్తి, ఉత్తరం : పులపర్తి శ్రీనివాస్ గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.14,52,000/- **ధరావత్తు : రూ.1,45,200/-**

ఏలూరుపాడు బ్రాంచ్ — ఫోన్ : 08816-245379

47 ఋణగ్రహీత : 1) శ్రీ అంబటి అప్పారావు, తండ్రి. అంబటి సుబ్బారావు, డి.నెం.2-30ఎ, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344. 2) శ్రీ అంబటి సుబ్రహ్మణ్యం, తండ్రి. అంబటి అప్పారావు, డి.నెం.2-30ఎ, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344 హామీదారు : శ్రీ సుంకర శివ నాగరాజు, తండ్రి. ఎస్. ఏడుకొండలు, డి.నెం.2-75/1, పి.ఉమ్మడి ఐలా దగ్గర, కోట కలిదిండి, కలిదిండి, కృష్ణా-521344.
బకాయి సొమ్ము : రూ.13,21,450.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : కలిదిండి మండలం, కోట కలిదిండి, డి.నెం.2-30ఎ, ఆర్.ఎస్.నెం.954/19 వద్ద గల 217.80 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన భూమి & భవనం శ్రీ అంబటి అప్పారావు, తండ్రి. అంబటి సుబ్బారావు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : అంబటి సూర్యకాంతం యొక్క స్థలం, తూర్పు : చిట్టూరి రామారావు యొక్క స్థలం, దక్షిణం : గండికోట కనకయ్య యొక్క స్థలం, పడమర : రోడ్డు.
రిజర్వు ధర : రూ.11,70,900/- **ధరావత్తు : రూ.117,090/-**

లజపతిరాయ్‌పేట బ్రాంచ్ (13031), పాలకొల్లు — ఫోన్ : 08814-224004

48 ఋణగ్రహీత : శ్రీ బొర్బిలి నాగ పల్లవి సాయిరామ్, తండ్రి : బి శ్రీనివాసరావు, డి.నెం.4-79, జగ్గేశ్వరం, పాలకొల్లు మండలం, సహ-దరఖాస్తుదారులు : 1) శ్రీ శ్రీనివాసరావు, తండ్రి: బి.పుల్లయ్య, డి.నెం.4-78, జగ్గేశ్వరం, పాలకొల్లు మండలం. 2) శ్రీమతి బొర్బిలి కనకదుర్గ, భర్త: బి శ్రీనివాసరావు, డి.నెం.4-103/2, జగ్గేశ్వరం, పాలకొల్లు మండలం. హామీదారు : శ్రీ కొప్పినీడి వెంకటేశ్వరరావు, తండ్రి: అప్పారావు, డి.నెం.33-1-20/10, అమ్మగట్టపాలెం, బొర్రవారితోట, పాలకొల్లు.
బకాయి మొత్తం : రూ.4,11,033.90 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప.గో॥జిల్లా, వడ్లవానిపాలెం. ఆర్ ఎస్ నెం.9/4, 9/5 లో 533-6-126 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భూమి యావత్తు ఆస్తి. (దస్తావేజు నెం.1354/2003, తేది.17.04.2003 ప్రకారం ఆస్తి) ఐటమ్ నెం.1: పార్ట్-1 : ఆర్.ఎస్ నెం.9/4 లో 135.2.48 చ॥గ॥లకు హద్దులు : ఉత్తరం : పి. సత్య సాయిబాబు గారి యొక్క సరిహద్దు గోడ, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన స్థలం, తూర్పు : ఐటమ్ నెం.2 మరియు తమ్మిరెడ్డి వెంకట్రామయ్య యొక్క స్థలం, పడమర : పెన్మెత్స సత్య సాయిబాబు గారికి చెందిన స్థలం. పార్ట్-2 : 57-6-130 చ॥గ॥ ఉత్తరం : తమ్మిరెడ్డి వెంకటరామయ్య గారికి చెందిన స్థలం, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు గారి నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2, తూర్పు : ఐటమ్ నెం.3, పడమర : తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.1. పార్ట్-3 : ఆర్ఎస్ నెం.9/5లో 73.6.54 చ॥గ॥లు : ఉత్తరం : ఉమ్మడి దారి. దక్షిణం: టి.వెంకటేశ్వరరావు మరియు ఇతరుల నుండి కొనుగోలు చేసిన ఐటమ్ నెం.3, తూర్పు : పంచాయితీ రోడ్ పడమర : ఐటమ్ నెం.2.
ఐటమ్ నెం.(2): పార్ట్-1 : 139-5-72 చ॥గ॥లు : తూర్పు : ఐటమ్ నెం.3 మరియు తమ్మిరెడ్డి సత్యనారాయణ యొక్క స్థలం, దక్షిణం : తమ్మిరెడ్డి విశ్వనాథం గారికి చెందిన సరిహద్దు గోడ పడమర : పెన్మెత్స సత్య సాయిబాబు గారికి చెందిన స్థలం, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారి నుండి కొనుగోలు చేసిన స్థలం. పార్ట్-2 : 69-5-56 చ॥గ॥లు : తూర్పు : తమ్మిరెడ్డి వెంకట సుబ్బయ్య గారి యొక్క ఐటమ్ నెం.3, దక్షిణం : తమ్మిరెడ్డి వెంకట సుబ్బయ్య గారి చెందిన స్థలం, పడమర : ఐటమ్ నెం.1, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారి నుండి కొనుగోలు చేసినఐటమ్ నెం.3. పార్ట్-3 : ఆర్ ఎస్ నెం.9/5 : తూర్పు : పంచాయితీ రోడ్ దక్షిణం: టి.వెంకట సుబ్బారావు మరియు టి శ్రీరామమూర్తి గార్లకు చెందిన స్థలం, పడమర : ఐటమ్ నెం.2, ఉత్తరం : తమ్మిరెడ్డి సత్యనారాయణ గారికి చెందిన స్థలం. మొత్తం 533-6-126 చ॥గ॥లు.
రిజర్వు ధర : రూ.19,22,000/- **ధరావత్తు : రూ.1,92,200/-**

పేరుపాలెం బ్రాంచ్ (09031) — ఫోన్ నెం.08814-284144

49 ఋణగ్రహీత : శ్రీ పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఇంటి నెం.7-155, కొండవారి మెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
సహ-దరఖాస్తుదారు : శ్రీ పోతుల సతీష్, తండ్రి: శ్రీ పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు, ఇంటి నెం.7-155, కొండవారి మెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
సహ-హామీదారు : శ్రీ మేలం పెద్దిరాజు, తండ్రి: మేలం సూర్యనారాయణ, మేలంవారిమెరక, పేరుపాలెం, మొగల్తూరు మండలం, ప.గో॥జిల్లా, ఆం.ప్ర-534281.
బకాయి మొత్తం : రూ.4,14,391/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, పేరుపాలెం గ్రామం, డి.నెం.7-155, ఆర్ ఎస్ నెం.341/3లో 217.80 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భవనం పోతుల వీర వెంకట సర్వేశ్వరరావు గారి పేరున గల యావత్తు ఆస్తికి హద్దులు : ఉత్తరం : పోతుల వెంకటేశ్వరరావు గారి స్థలం, తూర్పు : సత్తినేని రామలక్ష్మి గారి స్థలం, దక్షిణం : సూర్యారావు మరియు పోతుల రంగారావు గార్ల స్థలం, పడమర : పోతుల రంగారావు గారి స్థలం.
రిజర్వు ధర : రూ.7,06,000/- **ధరావత్తు : రూ.70,600/-**

తుందుర్రు బ్రాంచ్ (09841)

50 ఋణగ్రహీత : 1) మెస్సర్స్ గాయత్రి పేపర్ ప్లేట్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-144, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నపూడి గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. 2) శ్రీ సింగులూరి శేషగిరి, తండ్రి. శ్రీ వీర స్వామి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నపూడి గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207. హామీదారు : శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి, డి.నెం.1-154, హై స్కూల్ దగ్గర, కరకువాడ జొన్నపూడి గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534207.
బకాయి మొత్తం : రూ.14,44,794.41 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం పరిధి, కరుకువాడ జొన్నపూడి గ్రామ పంచాయితీ & గ్రామము యొక్క డి.నెం.1-154 లో గల, ఆర్.ఎస్.నెం.220/10 ప్రకారం మొత్తము 460 చ॥గ॥లలో గల 1/4 వ వంతు భాగముగా గల 115 చ॥గ॥లు మరియు 450 చ॥గ॥లలో గల 1/4 వ వంతు భాగముగా గల 112.50 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస భూమి కలిపి మొత్తము 227.60 చ॥గ॥లు విస్తీర్ణంలో గల నివాస భూమి మరియు అందలి భవనము శ్రీమతి సింగులూరి గోపి కృష్ణ, భర్త. సింగులూరి శేషగిరి పేరున ఉన్న హామీగా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : కొల్లి వెంకట రావు మరియు సత్యనారాయణ యొక్క స్థలము, దక్షిణం : మల్లి సాయిబాబు యొక్క ఇల్లు, పడమర : దారి, ఉత్తరం : వైద్యులపేట యొక్క స్థలము.
రిజర్వు ధర : రూ.8,19,000/- **ధరావత్తు : రూ.81,900/-**

అత్తిలి బ్రాంచి — ఫోన్ : 08819-255088

51 ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : మెస్సర్స్ అంకితా పౌల్ట్రీ ఫామ్, ప్రొ : కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, అల్లిపాడు రోడ్డు, యాపిల్ కాన్వెంట్ దగ్గర, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. ప్రొప్రయిటర్ : శ్రీ కాకర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు, డి.నెం.8-41, పటసలపేట, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134, హామీదారులు : 1) శ్రీ కాకర్ల వెంకటరావు, తండ్రి : వీరాస్వామి, డి.నెం.8-131/1, పటసలపేట, అత్తిలి గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. 2) శ్రీ గవర దుర్గాసురేష్, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.5-120/ఎ, అల్లిపాడు గ్రామం, అత్తిలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534134. బకాయి మొత్తం : తేది.31-003-2021 నాటికి రూ.25,19,092.28 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి గ్రామం మరియు మండలం, అల్లిపాడు రోడ్ నందు ఆర్ఎస్ నెం.307/6 వద్ద ఎ.0.38 సెంట్ల విస్తీర్ణంలో పౌల్ట్రీ షెడ్లు మరియు స్థలము యొక్క యావత్తు ఆస్తి శ్రీ కాకర్ల శ్రీనివాస్, తండ్రి: వెంకటరావు గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం: హక్కుదారుల మిగిలిన భూమి, తూర్పు : అల్లిపాడు గ్రామానికి వెళ్ళు రోడ్, దక్షిణం : రంజ లచ్చన్న గారి సోదరి యొక్క భూమి, పడమర : చిరిజల నరసమ్మ గారి భూమి.
రిజర్వు ధర : రూ.80,82,900/- **ధరావత్తు : రూ.8,08,290/-**

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్ : 08814-2255444

52 ఋణగ్రహీత పేరు : శ్రీ కనపర్తి సత్యనారాయణ, తండ్రి : వీరబాబు, డోర్ నెం.21-11-8/ఎ, 28వ వార్డు, సాధువుగారి వీధి, భీమవరం, ఆం.ప్ర-534201,
హామీదారు : శ్రీమతి యాతం హిరణ్య శ్రీదేవి, భర్త : యాతం వీర వెంకట సూర్యనారాయణ, రాము స్వీట్స్, రెస్ట్ హౌస్ రోడ్, మావుళ్ళమ్మ గుడి ఎదురుగా, డోర్ నెం.14-6-6/1, రామాయణం సుబ్బయ్య గారి తోట, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆం.ప్ర-534201.
బకాయి మొత్తం : రూ.14,37,989.96/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, మరియు వీరవాసరం యొక్క ఆర్ఎస్ నెం.602/2 ప్రకారం, సమీప డోర్ నెం.7-58లో ఉన్న మొత్తము 87.06 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలము మరియు అందలి ప్రతిపాదిత ఆర్‌సిసి భవనము యొక్క నిర్మాణము ఆస్తి హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్ 24.8", దక్షిణం : మద్దాల రత్న కుమారి గారి ఇల్లు 31-9", పడమర : కమ్మిశెట్టి కోటేశ్వరరావు గారి స్థలం 24.6", ఉత్తరం : ముద్దాల మారినాథ్ బాబు గారి గోడ 32-00".
రిజర్వు ధర : రూ.14,80,000/- **ధరావత్తు : రూ.1,48,000/-**

53 ఋణగ్రహీతల పేర్లు : 1) శ్రీమతి శ్రీమంతుల విజయలక్ష్మి, భర్త : నరసింహా రావు, డి.నెం.13-7-16, 24వ వార్డు, రామాయణం సుబ్బయ్య గారి తోట, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.. 2) శ్రీ శ్రీమంతుల నరసింహ రావు, డి.నెం.13-7-16, 24వ వార్డు, రామాయణం సుబ్బయ్య గారి తోట, భీమవరం-534201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.,
బకాయి సొమ్ము : రూ.18,81,788.89 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా పరిధిలోని, ఆర్.యస్.నెం.501/1 లోని 235 చ.గ.లు ఉత్తరం వైపు 113.70 చ.గ.లు విస్తీర్ణము గల స్థలము మరియు అందలి డోర్ నెం.13-7-6లో గల ఆర్‌సిసి దాబా ఆస్తినకు హద్దులు : ఉత్తరం : రాజా వీధి-24.60 అ.లు, తూర్పు : పేలూరి నాగభూషణం మొదలగోవ వారి ఇల్లు-40.00 అ.లు, దక్షిణం : కోమటి వెంకటరమణ గారి బాబా స్థలము-25.10 అ.లు, పడమర : యర్రింటి పెంచురంగారావు గారి స్థలము-25.10 అ.లు,
రిజర్వు ధర : రూ.33,25,000/- **ధరావత్తు : రూ.3,32,500/-**

కాకరపర్రు బ్రాంచ్ (03231) — ఫోన్ : 08819-231239

54 ఋణగ్రహీతలు పేర్లు & చిరునామా : శ్రీ బొద్దు నరసింహ మూర్తి, తండ్రి : బొద్దు రాజారావు, ఇ.నెం.7-180, ఇలపర్రు రోడ్డు, సిద్ధాంతం, పెనుగొండ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, సహ-హామీదారు : 1) శ్రీ నేల్లూరి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : వెంకట రత్నం, సంత మార్కెట్ పంచాయితీ వీధి, తాతపర్రు, పెరవలి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, 2) శ్రీ బొద్దు ప్రసాద్, తండ్రి : నరసింహమూర్తి, ఇ.నెం.7-180, ఇలపర్రు రోడ్డు, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.5,23,047/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్ఎస్ నెం.200/1. లో డోర్ నెం.7-180/1లో ఉన్న 135 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొద్దు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : శ్రీమతి బొద్దు విజయ గారికి అమ్మకందారులు అమ్మిన స్థలం -54'10", తూర్పు : కొనుగోలు దారుల గోడ - 21'10", దక్షిణం : అమ్మకందారులచే శ్రీమతి కోలా ఈశ్వరమ్మ & ఇతరులకు అమ్మబడిన స్థలం - 55'8", పడమర : శ్రీ మానేపల్లి నాగమయ్య గారి గోడ మరియు శ్రీమతి కోలా ఈశ్వరమ్మ & ఇతరుల స్థలం.
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్ఎస్ నెం.200/1. లో డోర్ నెం.7-180/1లో ఉన్న 35 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొద్దు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : అమ్మకందారునిచే శ్రీమతి మేదూరి సుబ్బమ్మ & ఇతరులకు అమ్మబడిన స్థలం-55'8", తూర్పు : కొనుగోలు దారుల గోడ - 6', దక్షిణం : అమ్మకందారుల స్థలం -55'8", పడమర: అమ్మకందారుల స్థలం -6'.
ఐటమ్ నెం.3 : పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్ఎస్ నెం.260/1 లో డోర్ నెం.7-180లో ఉన్న 31 చ॥గ॥లు యావత్తు ఆస్తి శ్రీ బొద్దు నరసింహ మూర్తి గారి పేరున ఉన్నది హద్దులు : ఉత్తరం : శ్రీ బొద్దు శ్రీనివాస్ గారి ఇల్లు-31', తూర్పు : ఇలపర్రు గ్రామం వెళ్ళు ఆర్ & బి రోడ్ - 9', దక్షిణం : శ్రీ బొద్దు పరశురాముడు గారికి వాటాగా వచ్చిన స్థలం -31', పడమర : శ్రీ బొద్దు నరసింహ మూర్తి గారి ఇల్లు-9' (ఐటమ్ నెం.1 & 2).
రిజర్వు ధర : రూ.40,26,000/- **ధరావత్తు : రూ.4,02,600/-**

ఉండి బ్రాంచ్ — ఫోన్ నెం.08816-2762748

55 ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ కార్తికేయ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ఎస్‌బిఐ ఏటిఎం ప్రక్కన, కాపులపేట, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర., భాగస్వాములు : శ్రీమతి పెరుమాళ్ళ అలివేలు మంగతాయారు, శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్, హామీదారులు : 1) శ్రీమతి పెరుమాళ్ళ అలివేలు మంగతాయారు, భర్త : పి.సత్య వరప్రసాద్, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట, ఉండి-534199. 2) శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్, తండ్రి : పి సత్యవరప్రసాద్, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట.ఉండి-534199. 3) శ్రీ పి సత్య వరప్రసాద్, తండ్రి : పి.నరసింహరావు, ఇ.నెం.2-9, ఎస్‌బిఐ ఏటిఎం ఎదురుగా, కాపులపేట, ఉండి-534199.
బకాయి మొత్తం: రూ.51,27,444.52 పై., + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, మహాదేవపట్నం గ్రామం మరియు గ్రామ పంచాయితీ నందు ఆర్ఎస్ నెం.96/1లో ప్లాటు నెం.25 మరియు 26, సమీప డి.నెం.లు 6-131 వద్ద ఉన్న 519.70 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస యోగ్యమైన భూమి మరియు భవనం యావత్తు ఆస్తి శ్రీమతి పి.అలివేలు మంగతాయారు గారికి చెందినది. హద్దులు : తూర్పు : నేగెళ్ళ రామరాజు గారి స్థలం, పడమర : 40' వెడల్పు గల రోడ్, ఉత్తరం : 33' వెడల్పు గల రోడ్, దక్షిణం : ప్లాటు నెం.27.
రిజర్వు ధర : రూ.60,13,000/- **ధరావత్తు : రూ.6,01,300/-**

ఇ-వేలం తేది మరియు సమయం: 28-03-2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరముల సవివరమున నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింకును సంప్రదించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్ www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 11-03-2023, ప్రదేశం : భీమవరం   సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కొల్లేరు చానల్‌లో జింక ప్రత్యక్షం



జింకను రక్షించిన అటవీ శాఖ అధికారులు

భీమడోలు: ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతానికి చెందిన ఆగడాలలంక చానల్‌లో ఓ ఆడ జింక శనివారం ప్రత్యక్షమైంది. స్వల్పగాయాలతో ఉన్న ఆ జింకను సంరక్షితంగా పట్టుకుని ప్రాథమిక వైద్యం అందించారు. పాపికొండల్లో ఈ జింకను విడిచిపెడతామని సంబంధిత అటవీశాఖ రేంజర్ కుమార్ వెల్లడించారు. మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ సమీపంలో ఆగడాలలంక చానల్‌లో ఓ ఆడ జింక బురదలో కూరుకుపోయింది. అటుగా వెళ్లే కొల్లేరు ప్రజలు జింకను చూసి సమీపంలోని అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. బురదలో కూరుకుపోయిన జింకను రక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఏలూరు రేంజర్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని జింకను పరిశీలించారు. స్వల్ప గాయాలతో ఉన్న జింకకు పశువైద్యాధికారి శ్రీనివాసరావుతో ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం రేంజర్ మాట్లాడుతూ ఈ జింక అటవీ ప్రాంతానికి చెందినది కాదని, జనావాసాల మధ్య సంచరించే జింక అని తెలిపారు. గొర్రెల మందలో కలిసి ఉండే జింక అయి ఉండవచ్చునని, గొర్రెల పెంపకందారులు సమీపంలోని చెక్‌పోస్టును చూసి వదిలేసి ఉండవచ్చని పేర్కొన్నారు. లేక దప్పిక తీర్చుకునేందుకు వచ్చి కాల్వలో పడి పోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మండల అటవీ శాఖ అధికారిణి జి.సుజాత మాట్లాడుతూ జింక సహజంగా పది అడుగుల దూరం గెంతుతుందని, ఈ జింక జనాన్ని చూసి బెదరడం లేదని, పెంచుకునే వ్యక్తులు చెక్‌పోస్టు ఉండడంతో భయపడి వదిలేసి ఉంటారన్నారు. కొల్లేరు ప్రాంతంలో ఎక్కడా కూడా జింకల సంచారం లేదన్నారు.

● గడపగడపకు సంక్షేమం



కైకలూరు : మండలంలోని ఆలపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ప్రాణరక్షణకు హెల్మెట్ వినియోగించాలి



వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ సుబ్బరాజు

తాడేపల్లిగూడెం రూరల్: రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను రక్షించుకోవడానికి హెల్మెట్ వినియోగించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ఎ.వీ.సుబ్బరాజు అన్నారు. శనివారం రాత్రి తాడేపల్లిగూడెం పట్టణ శివారు ఏపీ నిట్ సమీపంలో హెల్మెట్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇటువంటి మరణాల్లో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకపోవడం వల్లే సంభవించాయని గుర్తు చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్‌వీవీఎస్. మూర్తి, ఎస్సై వీఎస్.వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితవాడలను అధికారులు దత్తత తీసుకోవాలి

భీమవరం అర్బన్: స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా దళితవాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని, దళితవాడలను అధికారులు దత్తత తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు. జొన్నలగరువులో శనివారం నిర్వహించిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల వల్ల లబ్ధి పొంది అత్యున్నత స్థానంలో దళిత ఉద్యోగులు ఈ దత్తత చేపట్టాలని కోరారు. అనంతరం సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొయ్యే సంపతరావు, మండల కార్యదర్శిగా నల్లి వెంకటస్వామి, అధ్యక్షులుగా మద్దా రాజారత్నం మరికొంతమంది సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. బీర వెంకటరత్నం, విప్పర్తి వినయ్, బొడ్డుపల్లి యాకోబు, చెల్లి రాజ్ కుమార్, పిట్టా వినోద్, దాసరి చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

భీమవరం అర్బన్: భీమవరం రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ సాయి దుర్గాప్రసాద్ అన్నారు. వెంప జెడ్పీ హైస్కూల్లో రొటేరియన్ గొట్టుముక్కల రంగరాజు, భీమవరం రోటరీ క్లబ్ సహకారంతో 9, 10 తరగతి విద్యార్థినులకు శనివారం రూ.3 లక్షల విలువైన 42 సైకిళ్లను పంపిణీ చేశారు. సాయి దుర్గాప్రసాద్, భీమవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు గుడు కిషోర్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యనభ్యసిస్తేనే ఆ కుటుంబం ఆనందంగా ఉంటుందన్నారు. క్లబ్ డైరెక్టర్ షేక్ బాబాజీ సాహెబ్, హెచ్‌ఎం నడింపల్లి సూర్య భగవాన్‌రాజు, కె.అప్పలరాజు, క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్‌వీఆర్‌సీ జయవర్మ, గుండు గిరి, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌కేఆర్‌లో ప్లేస్‌మెంట్స్ డే

సాక్షి, భీమవరం: పట్టణంలోని ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఢిల్లీ ఐఐటీ డీన్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఉద్యోగంలో చేరిన తరువాత ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణం స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం అపారమైన ఉద్యోగావకాశాలున్నందున అకాడమిక్స్‌తోపాటు ఆధునిక అంశాలపై కూడా పట్టు సాధించాలన్నారు. మరొక అతిథి టీసీఎస్ రీజనల్ హెచ్‌ఆర్ పర్వేన్ అహ్మద్ మాట్లాడుతూ డిజిటల్ రంగంలో అపారమైన అవకాశాలున్నాయని, ప్రధానంగా కోడింగ్ స్కిల్స్ పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ తమ కళాశాలలోని సుమారు 1,000 మంది టీసీఎస్, కాగ్నిజెంట్, ఐబీఎం, టాటా పవర్, జిందాల్ స్టీల్ వర్క్స్ వంటి వివిధ కంపెనీల్లో పెద్దమొత్తం వేతనాలకు ఉద్యోగాలు దక్కించుకున్నారన్నారు. అనంతరం క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కళాశాల డీన్ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ డాక్టర్ కేఆర్ సత్యేనారాయణ, గవర్నింగ్‌బాడీ సభ్యుడు ప్రతీక్‌వర్మ, వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రసాద్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

18న ప్రత్యేక లోక్ అదాలత్

నరసాపురం: రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 18వతేదీ శనివారం నరసాపురం కోర్టు వద్ద ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ చెప్పారు. కుటుంబ తగాదా కేసులు, వినియోగదారుల హక్కుల కేసులు, మేధోసంపత్తి హక్కుల కేసులు రాజీ చేస్తామని చెప్పారు. కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

19న రాష్ట్రస్థాయి యోగా పోటీలు

నరసాపురం: నరసాపురం అల్లూరి సత్యనారాయణరాజు కల్యాణ మండపంలో ఈనెల 19న రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు యోగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ చెప్పారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ వెలుగులు



మౌంజీపాడు గ్రామంలో విద్యుత్ స్తంభాలు పాతుతున్న దృశ్యం



రామచంద్రపురం, విప్పర్రు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

పెంటపాడు: నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో విద్యుత్ ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. వందలాది విద్యుత్ స్తంభాలు పాతారు. ప్రతి ఇంటికీ మీటర్, ప్రతి వీధిలో కరెంట్ లైన్, ప్రతి కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 27 కిలోమీటర్లు దూరం ఉన్న కరెంట్ లైన్‌ను సిబ్బంది లాగుతున్నారు. ఇందుకోసం అధికారులు పెద్ద ఎత్తున సిబ్బందిని నియమించారు. నిరుపేదలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాలనీల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం కేవలం ఒక్క పెంటపాడు మండలంలో సుమారు రూ. 6 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం విదితమే. అన్ని లేఅవుట్‌ల్లో 1050 స్తంభాలు పాతారు. 21 గ్రామాల్లో 27 లేఅవుట్‌లకు గాను ఇప్పటివరకు 21 లేఅవుట్‌ల్లో 34 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. జువ్వలపాలెంలో ప్రధాన సబ్ స్టేషన్‌గా ఉంది. దీనికి అనుసంధానంగా ముదునూరుపాడు, కాశిపాడు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ అందుతోంది. నూతనంగా కె. పెంటపాడులో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రంగా కృషి చేస్తున్నారు. కాలనీలో నివసించే పేదలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సబ్ స్టేషన్లు ఏర్పాటు పనులు సైతం కొనసాగుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, ప్రతి ఇంటికి మీటర్ ఏర్పాటు చేయడంతో లబ్ధిదారులు, కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని లేఅవుట్‌ల్లో విద్యుత్ సౌకర్యం



మండలంలోని అన్ని గ్రామాల్లో లేఅవుట్‌లలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సౌకర్యం అందించేందుకు రాత్రి, పగలు సిబ్బందితో శ్రమిస్తున్నాం. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే లబ్ధిదారులు సమాచారం అందించవచ్చు. నిరంతరం అందుబాటులో ఉంటాం.

– కె పద్దరాజు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్

ఇబ్బందులు తీరాయి



ఇల్లు నిర్మించుకొనే సమయంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డాం. నేడు ఇళ్లు పూర్తయ్యింది. సకాలంలో జగనన్న దయ వల్ల విద్యుత్ కూడా అందిచండంతో ఇబ్బందులు తీరాయి –చల్లా విజయలక్ష్మి, రామచంద్రపురం, జగనన్న కాలనీ

జగనన్నకు రుణపడి ఉంటాం



సొంత ఇళ్లు రావడం సంతోషంగా ఉంది. దీంతో పాటు, విద్యుత్ సమస్యలు పడకుండా ప్రతి ఇంటికి మీటర్ అందించారు. విద్యుత్ లైన్‌కూడా వేయడంతో సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– అదపా వీరవెంకట కృష్ణకుమారి, వెస్ట్ విప్పర్రు

హెచ్3ఎన్2 వైరస్ పై జాగ్రత్తలు తీసుకోండి

తాడేపల్లిగూడెం (టీటీసీ): హెచ్3ఎన్2 వైరస్ ప్రస్తుతం ఇండియాలో వేగంగా విస్తరిస్తుందని, ఆందోళన చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు వెల్లడించారు. హెచ్3ఎన్2 వైరస్ వచ్చిన వారికి మూడు నుంచి ఐదు రోజుల పాటు గొంతునొప్పి, జ్వరం ఉంటుందని తెలిపారు. మూడు వారాలు దగ్గు, కొద్ది మందిలో ఆయాసం, చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు ఉంటాయని వెల్లడించారు. వైరస్ రాకుండా ఉండేందుకు గాను తరుచుగా చేతులు కడుకోవడం, మాస్క్ ధరించడం, గుంపులకు దూరంగా ఉండటం, తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలని, ఎక్కువ నీరు తాగాలి, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే పారాసెటమల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలన్నారు. షేక్ హ్యాండ్ ఇవ్వకూడదని, పబ్లిక్‌లో ఉమ్మివేయరాదని, డాక్టర్లను సంప్రదించి వారి సూచనలను అనుసరించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఏవుళ్లమ్మ తల్లి జాతర ప్రారంభం



తణుకు శివాలయం వీధిలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల వెలుగులు

తణుకు అర్బన్: పట్టణంలోని సజ్జాపుర వాసుల ఇలవేలుపు శ్రీఏవుళ్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు జాతర మహోత్సవాలతో సజ్జాపురంలో సందడి నెలకొంది. జాతర మహోత్సవంలో భాగంగా గతనెల 21వ తేదీన అమ్మవారిని నడివీధిలోకి తీసుకువచ్చి పూరిగుడిసెలో ఉంచారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కొమ్మిరెడ్డి వారు పుట్టినింటిగా మాకినీటి వారు మెట్టినింటిగా పూజాధికాలు జరిపిస్తారు. పుట్టినింటికి వచ్చిన అమ్మవారికి పూరిగుడిసెలో ప్రత్యేక పూజాధికాలు నిర్వహించిన అనంతరం ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు జాతర మహోత్సవాలు అనంతరం తిరిగి మెట్టినింటికి సాగనంపే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

మూడేళ్లకోసారి... మూడేళ్లకోసారి నిర్వహించే ఈ జాతర మహోత్సవానికి దూరప్రాంతాల నుంచి సైతం తణుకు వాసులతోపాటు స్నేహితులు, బంధువులు వచ్చి సందడి చేస్తారు. అమ్మవారు పుట్టినింటికి వచ్చిన తరువాత ఇంటి ఆడపడుచులు జాతర పూర్తయ్యే వరకు తిరిగి మెట్టినింటికి వెళ్లకుండా సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. 12వ తేదీ రాత్రి జాతర మహోత్సవంలో భాగంగా బాణాసంచా కాల్పులు, తీన్‌మార్ దప్పులు, శక్తివేషధారణలు, బ్యాండు మేళాలతో సజ్జాపురం వీధుల్లో ఊరేగింపు సాగనుంది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంతంతోపాటు సజ్జాపుర ప్రధాన వీధుల్లో విద్యుత్ దీపాల వెలుగులు కనువిందు చేస్తున్నాయి.

కవి ప్రసాద్‌కు ఉత్తమ పురస్కారం



విశాఖలో పురస్కారం అందుకుంటున్న ప్రసాద్

తణుకు: విశాఖపట్టణానికి చెందిన పల్లంటి ఆదిలక్ష్మి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల్లో తణుకు పట్టణానికి చెందిన కవి వీఎస్‌వీ ప్రసాద్‌కు ఆయన రచించిన అరిష్టాలకు మూలాలు అనే కవితకు జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. శుక్రవారం చినవాల్తేరులో జరిగిన సభలో సభాధ్యక్షుడు పల్లంటి వెంకటరామకుమారరావు, వక్తలు కె.రఘువీర, ఎ.అప్పారావు, కె.మల్లిక్ తదితరుల చేతుల మీదుగా ప్రసంశాపత్రం, జ్ఞాపిక, నగదు బహుమతిని అందుకున్నారు.

కడియం నర్సరీలను సందర్శించిన బంగ్లాదేశీయులు



నర్సరీని సందర్శించిన దృశ్యాలు

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన యూనివర్సిటీలో ఫ్లవర్ టెక్నాలజీపై జరుగుతున్న అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన బంగ్లాదేశీయులు శనివారం కడియం నర్సరీలను సందర్శించారు. షేర ఎ బంగ్లా వ్యవసాయ విశ్వ విద్యాలయం, సొసైటీ ఫర్ బ్రైట్ సర్వీసెస్‌లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఉద్యాన యూనివర్సిటీ వీసీ టి.జానకిరామన్ పర్యవేక్షణలో కడియం సత్యదేవ నర్సరీని సందర్శించి పలు విషయాలు తెలుసుకున్నారు.

విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల శ్రద్ధ



పెంటపాడు ప్రభుత్వ పోస్టుబేసిక్‌స్కూల్లో మాట్లాడుతున్న హెచ్‌ఎం ప్రసాద్ తదితరులు

పెంటపాడు: విద్యలో వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక ద్వారా బోధన చేయనున్నట్లు పెంటపాడు ప్రభుత్వ పోస్టుబేసిక్‌స్కూలు హెచ్‌ఎం ఎవీఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక స్కూల్ వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ వైస్ కళింగ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, పీడీ రాజేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పరిమెళ్ల జెడ్పీ స్కూల్లో పేరెంట్ కమిటీ సమావేశం హెచ్‌ఎం అధ్యక్షతన శనివారం నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

తాడేపల్లిగూడెం (టీటీసీ): ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ చేస్తున్న ఉద్యమంలో ప్రతి మాదిగ బిడ్డ భాగస్వామి కావాలని పలువురు ఎంఆర్‌పీఎస్ నాయకులు కోరారు. పట్టణంలో శనివారం స్థానిక కడకట్లలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ ఆందోళన కార్యక్రమాల కరపత్రాలను సంఘం నాయకులు విడుదల చేశారు. ఎంఆర్‌పీఎస్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ పసుపులేటి చిన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపేందుకు ఒత్తిడి చేసే క్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన మాదిగ ఉద్యోగస్తులతోను, 28వ తేదీన మహాజన సోసిలిస్ట్ పార్టీ నాయకత్వంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీన మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వేలాది మంది మాదిగలతో విజయవాడ, హైదరాబాద్ నగరాలలోని బీజేపీ కార్యాలయాలు ముట్టడి, 4వ తేదీన విజయవాడ, హైదరాబాద్ నగరాలను దిగ్బంధనం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లిపో రత్నాజీ, ఉండ్రాజవరపు ప్రభాకరరావు, శీలి వెంకటాచలం, వెంకటేశ్వర్లు, గాలింకి ప్రేమాకుమార్, బాదంపూడి సురేష్, విజయకుమార్, సంపత్, చెప్పలు వాసు తదితరులు పాల్గొన్నారు.

చినతాడేపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్



చినతాడేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని చినతాడేపల్లి గ్రామంలో శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీహర్ష, 104 సేవల డాక్టర్ పవన్ వర్మ 172మందికి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 10మంది చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి 19 ఏళ్ల బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో టివి.సత్యనారాయణ, క్లస్టర్ ఎంపీహెచ్‌ఏ రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, ఏఎన్‌ఎం ఆదిలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

15 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల నిరసనలు

తణుకు టౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 15,16,17 తేదీల్లో నిర్వహించే నిరసన దీక్షలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు చెప్పారు. శనివారం తణుకులోని వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15, 16, 17 తేదీల్లో నిరసన దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్‌లు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి వై నాగలక్ష్మీ, తణుకు బ్రాంచి అధ్యక్షుడు నల్లాకుల గణపతి, కార్యదర్శి నూనె శ్రీనివాస్, గుత్తుల కొండయ్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, పట్టణ సిపిఐ కార్యదర్శి బొద్దాని గణపతి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుపై దృష్టి పెట్టాలి



పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం

తాడేపల్లిగూడెం రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండటంతో తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టాలని పాఠశాల తల్లిదండ్రుల కమిటి చైర్మన్ బొల్లం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు షేక్ లాల్ బీబీ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని టీవీ, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. విద్యపై దృష్టి పెట్టేలా తమ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణతలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కేవీవీ.రామాంజనేయులు, జి.హరిప్రసాద్, కె.రాజలత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండిలో ఎన్నికల చెక్‌పోస్టు

ఉండి: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉండి సెంటర్‌లో పోలీసులు చెక్‌పోస్టును శనివారం ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. మద్యం, నగదు వంటివి తరలించకుండా ఉండి, ఏలూరుపాడు గ్రామాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆకివీడు రూరల్ సీఐ గీతాకృష్ణ చెప్పారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఎక్కడా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

తణుకు టౌన్: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో లబ్ధిదారులు త్వరితగతిన గృహాలు నిర్మించుకోవాలని గృహ నిర్మాణశాఖ మండల ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు చెప్పారు. శనివారం తణుకు రూరల్ మహాలక్ష్మీ చెరువు గ్రామస్థులకు కేటాయించిన లేవుట్‌ల్లో నూతన గృహాలకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండపాక లేవుట్‌లో మండలంలో గృహ నిర్మాణాలపై అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌ల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే వరకూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ లేవుట్‌ల్లో జరిగిన గృహ నిర్మాణ శంకుస్థాపనల్లో ఆయా లబ్ధిదారుల కుటుంబాలతో పాటు అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో టీఎస్ మూర్తి, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

కాళ్ల: సీసలి గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గ్రామ పెద్దలు గణేశ్న బంగారయ్య చెప్పారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సుమారు 250 ఏళ్ల క్రితం పోలేరమ్మ అమ్మవారు గ్రామంలో వెలిశారన్నారు. అమ్మవారు వెలిసిన ప్రాంతంలో గద్దె ఉండేదని, అది క్రమేపీ శిథిలావస్థకు చేరుకోవడంతో దీని అభివృద్ధికి మూడు కుటుంబీకుల వారు ముందుకు వచ్చారన్నారు. వీరిలో కొంతమంది విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం శుభపరిణామన్నారు.

అగ్నికుల క్షత్రియ సమావేశం విజయవంతం చేయాలి

భీమవరం అర్బన్: విజయవాడలోని ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం జరిగే అగ్నికుల క్షత్రియ యూత్‌ఫోర్స్ జాతీయ కార్యవర్గ సమావేశానికి అగ్నికుల క్షత్రియులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘ జాతీయ అధికార ప్రతినిధి కేఆర్‌కే వర్మ కోరారు. కొత్తపూసలమర్రులో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినిధులు హాజరై సంఘ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలు, చర్చిస్తారన్నారు.

అన్నసమారాధనకు విరాళం

కాళ్ల: కాళ్లకూరులోని స్వయంభూః శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం అన్నసమారాధనకు గ్రామానికి చెందిన దాతలు పొదిలాపు నాగేశ్వరరావు కుమారుడు పాపారావు మధుసాయి, నాగలక్ష్మి దంపతులు రూ.50 వేల విరాళాన్ని శనివారం అందించారు. దేవస్థానం చైర్మన్ దండు వెంకటకృష్ణంరాజు, ఈఓ చాగంటి సురేష్ నాయుడు దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి వస్త్రంతో సత్కరించారు.

3 కిలోల గంజాయి స్వాధీనం

సాక్షి, భీమవరం: టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు కిలోల గంజాయిని సీఐ బి.కృష్ణకుమార్, రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు శనివారం చెప్పారు. బైపాస్ రోడ్డు కూడలిలో దుర్గాపురానికి చెందిన కె.సాయి, పశ్చిమబెంగాల్‌కు చెందిన సత్యామండాల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని తెలిపారు.

మద్యం షాపులు మూసివేత

ఆకివీడు: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా షాపులకు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సీలు వేసినట్లు ఎక్సైజ్ సీఐ రామారావు చెప్పారు. ఆకివీడు, ఉండి, కాళ్ల మండలాల్లోని 27 షాపులను ఈ సందర్భంగా మూసివేసినట్లు వివరించారు. అక్రమంగా మద్యం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమన్నారు. 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు షాపులు తెరుస్తామన్నారు.